# కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మొద్దు

- అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించండి ● కారు గుర్తుకు ఓటేసి నన్ను దీవించండి
- మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ ● మహాముత్తారం మండలంలో ముమ్మర ప్రచారం
- గిరి పుత్రుల ఘన స్వాగతం


పుట్ట మధుకు స్వాగతం పలుకుతున్న గిరిజన గ్రామాల ప్రజలు

మహాముత్తారం, నవంబర్18: 'ఓట్ల ముందర వచ్చి ఆరు గ్యారెంటీలంటూ ఊదరగొడుతున్న కాంగ్రెస్ నేతలను నమ్మొద్దు..తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించండి.' అంటూ ఓటర్లకు మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. శనివారం మహాముత్తారం మండలంలో నిమ్మగూడెం, యాత్నారం, సింగంపల్లి, రెడ్డిపల్లి, సింగారం, స్తంభంపల్లి పీకే, రేగులగూడెం, జీలపల్లి, మాదారం, వజినేపల్లి, స్తంభంపల్లి పీపీ, ములుగుపల్లి , పోలారం, ఉట్లపల్లి గ్రామాల్లో మధూకర్ ముమ్మర ప్రచారం చేశారు. గిరిజన గ్రామాల ప్రజలు డప్పు చప్పుళ్లు, సాంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్నర్ మీటింగ్‌ల్లో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఇష్టమొచ్చిన పథకాలతో 413 పేజీల మ్యానిఫెస్టోను రూపొందించారని ఆక్షేపించారు. వారు గెలిచేది లేదు..అందులోని స్కీంలను అమలు చేసేది లేదు అంటూ మండిపడ్డారు. ప్రజలను మభ్యపెట్టేందుకే అడ్డదిడ్డమైన హామీలు ఇస్తున్నారని విరుచుపడ్డారు. ప్రజలు ఆలోచించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి తనను దీవించి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తిచేశారు. తనను గెలిపిస్తే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని శపథం చేశారు. కాగా, మినాజీ పేట నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరడంతో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మహాముత్తారం పార్టీ మండలాధ్యక్షుడు కల్వచర్ల రాజు, మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, మండల రైతు బంధు అధ్యక్షులు మార్కరాముగౌడ్, కాటారం సబ్‌డివిజన్ అధికార ప్రతినిధి జగన్‌నాయక్, మండల అధికార ప్రతినిధి బాలాజీ, మండల యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్‌నాయక్, మండల ప్రచార కమిటి కన్వీనర్ పక్కల రాజబాపు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


పుట్ట మధుకు నగదును అందజేస్తున్న లక్ష్మి-మల్లయ్య దంపతులు

### పుట్ట మధూకర్‌కు ఎన్నికల ఖర్చులు..

మంథని బీఆర్ఎస్ పార్టీ యంఎల్ఎ అభ్యార్థి పుట్ట మధూకర్‌కు ఎన్నికల ఖర్చుకొరకు తమ వంతు సాయాన్ని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. యామన్‌పల్లి గ్రామానికి చెందిన పిలుమరి లక్ష్మి-మల్లయ్య దంపతులు శనివారం మధుకు రూ. 10116 సాయాన్ని అందజేశారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# ఓటమి భయంతోనే దుష్ప్రచారం

- కుట్రలకు తెరలేపిన కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- 'ఖని'లోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ● బీజేపీ నాయకుల చేరిక.. గులాబీ కండువాలు కప్పి ఆహ్వానం

గోదావరిఖని, నవంబర్ 18: రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ ఓటమి భయంతోనే తనపై దుష్ప్రచారం చేస్తున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చదర్ నిప్పులు చెరిగారు. ఆంధ్రాప్రాంతానికి చెందిన తెలుగుదేశం నాయకులతో కలిసి సోషల్ మీడియా వేదికగా కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. 'ఖని' ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ ఆఫీసులో శనివారం విలేకరులతో మాట్లాడారు. తనదైన శైలిలో కాంగ్రెస్ అభ్యర్థిపై విరుచుపడ్డారు. గతంలో ఇక్కడ పోటీ చేసిన అభ్యర్థులు పార్టీలు వేరైనా అన్నదమ్ముల్లా హుందాగా ప్రచారం చేసుకునేవారన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని టీడీపీ యూత్ నేత నాగ శ్రావణ్ కిలారు సంస్థ పాలిటిక్స్ ఫర్ ఇంపాక్ట్ ద్వారా జీడీకే డిజర్వ్ బెటర్ పేరిట పేస్ బుక్ వాల్‌పై మార్ఫింగ్ చేసిన తన ఫొటోలను నీచమైన కామెంట్స్, పాటలతో పోస్ట్ చేయిస్తున్నాడని ఆరోపించారు. వారికి మక్కాన్‌సింగ్ ఐడీ, మెయిల్‌తో పేవ్‌మెంట్ పంపిస్తున్నారన్నారు. న్యూస్ ఏజెన్సీ ద్వారా ఎవరైనా తనపై ప్రచారం చేసుకోచ్చు నని, ఫేస్‌బుక్ వాల్‌పై మార్ఫింగ్ చేసిన తన ఫొటోలు, నీచమైన కామెంట్లను మాత్రమే పోస్ట్ చేయడం బాధాకరమన్నారు. ముసుగులు ధరించిన కొందరు రద్దీ ప్రాంతాల్లో తనపై దుష్ప్రచారం చేసే ఇతర ప్రాంతాలలో ముద్రించిన కరపత్రాలు పంచడం ఫ్లెక్సీలు కట్టారని చెప్పారు. తమ పార్టీ కార్యకర్తలు వారిని గుర్తించేలోగా పారిపోయారన్నారు. ఇందుకు సంబంధించి ఆధారాలన్నీ తన వద్ద ఉన్నాయని, ఆర్వోకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. రాజకీయ నాయకుడంటే ప్రజల మనసులు గెలువాలి తప్పా ఇలా నీచానికి దిగజారడం ఎంత వరకు సమంజసమన్నారు. అయినా బీఆర్ఎస్ కార్యకర్తలు సంయమనంతో ఉండాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బీజేపీ జిల్లా నాయకులు రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగ్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, నాయకులు పీటీ స్వామి, కౌశికహరి, గోపు ఐలయ్య యాదవ్, తానిపర్తి గోపాల్ రావు, మురళీధర్, బుచ్చిరెడ్డి, తోడేటి శంకర్, అచ్చ వేణు, జక్కుల తిరుపతి, రత్నాకర్, మొగిలి, మారుతి, స్వప్న, రఫిక్, బెండె నాగభూషణం, ఎల్లయ్య, గోవర్ధన్, బిక్కినేని నర్సింగరావు రమ్య యాదవ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే జీవితాలు ఆగమే


మద్దులపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

పెగడపల్లి, నవంబర్ 18: 'తమది గొప్ప పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని ఏండ్ల కొద్ది పాలించి, అధ్వానం పట్టించింది. చీకటి బతుకులు చేసింది. ఒక్క అభివృద్ధి చేయలే. ప్రజలకు సమస్యలు తప్ప, సంతోషం లేకుండా చేసింది. ఇప్పుడు మళ్లీ గ్యారెంటీలంటూ అసత్య ప్రచారం చేస్తూ జనాలను మభ్యపెడుతున్నది. నేనొక్కటే చెబుతున్నా.. కాంగ్రెస్ చెప్పే మాటలను నమ్మి ఓటేశారో..? జీవితాలు ఆగమవుతయి. రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరే అవుతుంది'' అని ధర్మపురి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. కాంగ్రెస్ వస్తే రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్తుందని, మళ్లీ చీకటి కష్టాలు మొదలవుతాయని, పథకా లు బందైపోతాయని చెప్పారు. పెగడపల్లి మండలం మద్దులపల్లి, బతికపల్లి గ్రామాల్లో శనివారం ఆయన ప్రజా ఆశీర్వాద యాత్ర చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. తన జీవితం ప్రజా సేవకే అంకితమని, ప్రజల కోసమే అనునిత్యం 18 గంటల పాటు పని చేస్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. రైతులకు 3 గంటల కరంటే చాలని రేవంత్‌రెడ్డి బాహాటంగానే చెబుతున్నారని, సాగుకు మూడు గంటలు చాలా..? అని ప్రశ్నించారు. ఇంకా 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని సాగు నీరు పారించుకోవాలని అంటున్నాడని, ఇది సాధ్యం అవుతుందా..? అన్నారు. ఇటువంటి కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని, మూడు గంటల కరంటే దిక్కవుతుందని, పథకాలు బందైపోతాయన్నారు. 24 గంటల కరెంట్ కావాలంటే.. అభివృద్ధి, సంక్షేమం జరుగాలంటే.. బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## అవ్వా..ఇగో కారు గుర్తు..
# 'దాసరి'ని మరువద్దు


పెద్దపల్లి మున్సిపల్ 10వ,వార్డు రంగంపల్లిలో ఎన్నికల ప్రచారంలో గుర్తు చూపిస్తు ఓట్లు అడుగుతున్న చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, కౌన్సిలర్ గాదె మధవి

'అవ్వా..ఇగో మాది కారు గుర్తు.. ఈ నెల 30 నాడు ఓటేసి దాసరి మనోహర్‌ను ఆశీర్వదించు' అంటూ పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి నమూనాబ్యాలెట్ చూపుతూ ఓటు అభ్యర్థించారు. శనివారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని పదో వార్డు రంగంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ ముందుకుసాగారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను చూపుతూ కారుకు ఓటేయాలని కోరారు.

**-పెద్దపల్లి టౌన్, నవంబర్ 18**


పూజలు చేసిన అనంతరం మాట్లాడుతున్న ఓయూ జేఏసీ నాయకులు

# మధూకర్ మంచి మెజార్టీతో గెలువాలని..

కాళేశ్వరం, నవంబర్18: మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ మంచి మెజార్టీతో గెలువాలని ఆకాంక్షిస్తూ ఓయూ జేఏసీ నాయకులు శనివారం కాళేశ్వరం ముక్తీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ వేల్పుల కుమార్, కవిటి సతీశ్ ఆధ్వర్యంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించున్నారు. వీరికి కాళేశ్వరం ఆలయ కమిటీ సభ్యులు, గార గ్రామ యూత్ అధ్యక్షుడు లేతకరి అనంద్ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి పూజలు చేశారు. ఆలయం వెలుపల మాట్లాడుతూ పుట్ట మధూకర్ హయాంలోనే మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందిందందని చెప్పారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేసిందేమీలేదని విమర్శించారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని, మధూకర్ విజయం సాధించాలని స్వామివారికి మొక్కుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే అధోగతి పాలుకాక తప్పదన్నారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఇక్కడ కమిటీ సభ్యులు రామంచ దేవేందర్, రమేశ్, షరిఫ్, మధు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మేడిపల్లి, నవంబర్ 18: కల్వకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-20 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వెంకటాపూర్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కేక్ కట్ చేసి అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆటా పాటలతో ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు రాచర్ల హన్మాండ్లు, కట్కం భూమేశ్వర్, బండ్ల ధనంజయ, నలువాల భూమయ్య, అయిత మోహన్, ఎండీ షమీ, జవ్వాజి రవీందర్, ఏనుగు తిరుపతి, తూం ఆనంద్, గూడూరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.